# సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016 - 2017
# సాంఘికశాస్త్రం
# (తెలుగు మీడియం)
# SET - I

**తరగతి : 7** **మూల్యాంకనా సూత్రాలు**

---

**పార్టు - ఎ**

## SECTION - I

1. (1) సముద్రమట్టము నుంచి సమానమయిన ఎత్తు గల ప్రాంతాలను కలుపుతూ గీసే రేఖలను కాంటూరు రేఖలు లేదా సమతల రేఖలు అంటారు.

   (2) భూస్వరపాన్ని బట్టి ఈ కాంటూరు రేఖలు వంకర టింకరగా ఉండవచ్చు. కాని ఇవి ఒకదాన్ని ఒకటి ఖండించుకోవు.

   (3) భూమి వాలె ఎత్తుగా ఉంటే కాంటూరు ఒకదానికొకటి దగ్గరగా ఉంటాయి.

   (4) భూమి వాలు తీవ్రంగా లేకుండా తక్కువ వాలు ఉంటే ఈ రేఖలు దూరం దూరంగా ఉంటాయి.

2. జలచక్రం ప్రధాన దశలు: (1) భూమి–నీటి ఆవిరి, (బాష్పీభవనం), (ఆర్ద్రత)

   (2) ఆకాశం–మేఘాల ఏర్పడటం – వర్షము (అవపాతము)

3. (1) శ్రీకృష్ణదేవరాయల కాలంలో తెలుగుభాష ముఖ్యంగా ప్రబంధ సాహిత్యం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వికసించింది.

   (2) కవులను పండితులను పోషించడమే కాకుండా తను స్వయంగా "ఆముక్తమాల్యద" అనే చారిత్రక గ్రంధాన్ని రచించడం జరిగింది.

4. (1) ఈజిప్టు

   (2) దక్షిణాఫ్రికా

## SECTION - II

5. ఐరోపా దేశాల వ్యవసాయం, భారతదేశ వ్యవసాయం మధ్య పోలికలు

   (1) వ్యవసాయం ప్రధానంగా గల ప్రాంతాలలో జీవనాధారంగా కొనసాగించటంస

   (2) గోధుమ వంటి ఆహారపంటలు పండించడం జరుగుతుంది

   (3) పండ్లతోటల వ్యవసాయం ప్రధానంగా జరుగుతుంది.

   **తేడాలు:**

   (1) ఐరోపా విస్తృత వ్యవసాయం కొనసాగించగా, భారతదేశం జీవనాధార వ్యవసాయం, సాంద్ర వ్యవసాయాన్ని కొనసాగిస్తుంది.

   (2) భారతదేశంలో మూడు కాలాలు సాధారణంగా ఉండగా, యూరప్ దేశాలలో నాలుగు కాలాలు ఉంటాయి.

   (3) మనదేశంలో 8 నుండి 10 నెలల పాటు పంటలను పండించగలిగితే 6 నుండి 7 నెలలు మాత్రమే పంటలని ఐరోపాలో పండిస్తారు.

   (4) యూరప్‌లో వ్యవసాయానికి వేసవికాలం అనుకూలం కాగా, భారతదేశంలో వర్షాకాలం, శీతాకాలం పంటలకు అనుకూలం

   (5) భారత్‌లో వరి ప్రధాన పంటకాగా, ఐరోపాలో గోధుమ ప్రధాన పంట.

6. (1) ఫ్యాక్టరీలలో పని పరిస్థితులు మెరుగుపరచడానికి ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం అనే భావనతో చట్టాలు చేయాలి. 1మా॥

   (2) కార్మికుల పరిస్థితి, పనిగంటలు, భద్రత వంటి అంశాలలో యాజమాన్యాలు సరైన ప్రజాస్వామ్య వైఖరి అవలంబించేలా ఉంచుటకు చట్టాలు కీలకపాత్ర పోషిస్తాయి. 1మా॥

(3) కార్మికులకి కావల్సిన కీనస వసతులు అనగా నీరు, ఆహారము, వంటి ప్రాథమికస్థాయి సౌకర్యాలు కల్పన జరగాలంటే చట్టాలు ఖచ్చితంగా చేయాలి మరియు వాటిని అమలు జరపాలి. 1మా॥

(4) బాలకార్మికులు వంటి వారు ఫ్యాక్టరీలలో పని చేయకుండా ఉండటానికి, మహిళల భద్రత విషయమై వారి పని పరిస్థితులు మెరుగుకోసం కనీస జీతభత్యాల కోసం ప్రభుత్వం ఖచ్చితంగా చట్టాలు చేయాలి. 1మా॥

7. ఆంగ్లేయుల పాలన పట్ల నా అసంతృప్తి:–

1. వ్యాపారం కోసం వచ్చి మన రాజ్యాధికారాన్ని దోచుకొన్న ఆంగ్లేయుల పాలనలో మన భారతీయులు అష్టకష్టాలు పాలయ్యారని తెలుసుకొన్నాను. 1మా॥
2. ఆంగ్లేయుల పాలనలో మనకి కావల్సిన కనీస అవసరాలు తీర్చే పరిస్థితులే కనబడలేదు. 1మా॥
3. మన స్వాతంత్ర్య సమరయోధులు అహింసాయుత పద్ధతులను అవలంబిస్తూ ఉద్యమిస్తుంటే హింసాయుత పద్ధతులతో అక్రమంగా అణచివేసి నిరంకుశవైఖరిని నేను తీవ్రంగా వ్యతిరేకిస్తాను. 1మా॥
4. మన భాష, సంస్కృతి, ఆచారాలను వ్యతిరేకించిన నాటి వలస పాలకుంటే నాకెంతో అసంతృప్తిగా అనిపిస్తుంది. 1

8. 1 – సి (మార్వాడ్ – రాథోడ్‌రాజ్‌పుత్)

2 – ఎ (వంశపారంపర్య అధిపతి – జమిందార్)

3 – బి (సుల్హ్–ఇ–కుల్– అక్బర్)

4 – డి (మేవాడ్ – సిసోడియా రాజ్‌పుత్)

9. సంపాదకుడు,

ప్రజాశక్తి వార్తాపత్రిక,

రోడ్డు నెం. 10, బెంజ్ సర్కిల్,

విజయవాడ.

అయ్యా!

నేడు చేతి వృత్తుల వారైన చేనేత కార్మికులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు.

(1) తీవ్రమైన పోటీ పరిస్థితులు

(2) సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకునే స్థితిలో నేటి చేనేత కార్మికులు లేరు. ప్రభుత్వం ఆదిశగా చర్యలు తీసుకోవటం లేదు.

(3) సరైన పరపతి సౌకర్యాలు లేక తయారు చేసిన ఉత్పత్తులకి గిరాకీ లేక సతమతమౌతున్నారు.

(4) చేనేత కార్మికులు జీవనాన్ని కొనసాగించ లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

........ పై విషయాలను అవగాహన చేసుకొని చేతి వృత్తులు, చేనేత కార్మికులకు తగిన రీతిలో మీ మీడియా వర్గము ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు

మీ విధేయులు

××××××××××××

××××××××

## SECTION - III

10. **(ఎ)**1. పారిశ్రామిక విప్లవ ఫలితంగా యూరప్ అభివృద్ధి చెందింది. 1/2 మా॥

2. క్రీ.శ. 1500 నుండి 1800 సం॥ మద్యకాలంలో యూరప్ ఖండము వివిధ ఖండాలతో వ్యాపారం చేస్తూ బహువిధాలుగా అభివృద్ధి చెందింది. 2మా॥

3. ఇంగ్లాండ్ వంటి దేశాలు పారిశ్రామికీకరణలో అగ్రస్థానాన్ని అదిష్టించాయి 2మా॥

4. పారిశ్రామిక ఉత్పత్తులు పెరగటంతో వాటికి మార్కెట్ దేశాలను వెతికే ప్రక్రియలో వివిధ దేశాలలో తమ వ్యాపార స్థావరాలను ఏర్పాటు చేశాయి. 2మా॥

5. వ్యాపారం, పారిశ్రామిక అభివృద్ధి అవసరాల నిమిత్తం యూరప్ దేశాలు, మిగిలిన దేశాలపై ఆధారపడుతూ అభివృద్ధి చెందినవి. 1మా॥

**లేదా**

**(బి)** 1. ప్రజల వద్దనుండి సైన్యాన్ని పెంచి పోషించడానికి కావలసిన డబ్బును పన్నుల రూపంలో వసూలు చేయడం సబబే 2మా॥

2. ఎందుకనగా ప్రజలు ఇతర రాజ్యాల నుండి మరియు శత్రువుల నుండి రక్షణ పొందడం ఎంతైనా అవసరం 2

3. రాజ్యం సురక్షితంగా ఉండాలంటే మంచి సుశిక్షితులైన సైన్యం ఎంతైనా అవసరం 1మా॥

4. నేటి ప్రభుత్వాలు కూడా పూర్తిస్థాయిలో తమ ఆదాయ వనరులను సైన్యాన్ని పోషించడానికి ఖర్చుచేస్తున్నరంటే ఆ అంశానికున్న ప్రాధాన్యత అంత అవసరము. 2మా॥

5. ఆ స్థాయిలో సంరక్షణ కావాలంటే ప్రభుత్వాలు ఖచ్చితంగా అధికపన్నులు విధించవలసి ఉంటుంది. 1మా॥

11.**(ఎ)** అ) బాబరు 2మా॥


ఆ) షాజహాన్ 2మా॥

ఇ) అక్బర్ 2మా॥

ఈ) ఔరంగజేబు 2మా॥

**లేదా**

**(బి)**



12. **(ఎ)** <u>పరిశ్రమల వల్ల జరుగుతున్న నష్టాన్ని నివారించడానికి గల మార్గాలు :</u>

(1) అన్ని పర్శిరమలు తమ వ్యర్థ్య పదార్థాలను సురక్షిత శాస్త్రీయ పద్ధతుల ద్వారా నాశనం చేయాలి.

(2) రసాయనికి ఎరువులకు బదులుగా జీవసంబంధ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలి

(3) పర్యావరణ అనుమతులు పొందిన తర్వాతే పరిశ్రమల స్థాపన కొనసాగాలి.

(4) అటవీ ప్రాంతాలలో పరిశ్రమల స్థాపనల ఏర్పాటు, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో, జనావసాలలో పరిశ్రమల నిర్మాణం పై పూర్తిస్థాయి పర్యవేక్షణ జరగాలి.

(5) ప్రజలలో కూడా సరైన అవగాహన, ప్రభుత్వం కూడా సరైన రీతిలో చట్టాలు అమలు కూడా పర్యవేక్షించాలి

(6) పారిశ్రామిక వ్యర్థాల విషయంలో కఠినమైన నిబంధనలు రూపొందించాలి.

**లేదా**

**(బి)** (1) ప్రతి నగరంలో బస్సులు వంటి ప్రజారవాణా వ్యవస్థ ఉండాలి

(2) పెద్ద నగరాలలో ప్రజలు తక్కువ దూరాలకు సైకిల్ వంటి వాహనాలను వాడాలి.

(3) పట్టణాలలో పెరిగిన రద్దీకి వాహనాలను క్రమబద్దీకరించడానికి ట్రాఫిక్ కంట్రోల్‌రూం ఏర్పాటు చేసి, రోడ్డు వెడల్పు చేయుటకు, చర్యలు తీసుకోవాలి.

(4) మోటారు సైకిళ్ళు వాడకంను చాలా తక్కువ స్థాయిలో వినియోగించాలి.

(5) పెట్రోల్ సంబంధిత రవాణా వ్యవస్థను తగ్గించి సి.ఎన్.జి. వంటివి ఉపయోగించి పర్యావరణం కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించాలి.

13. **(ఎ అండ్ బి)** మ్యాప్ పాయింట్ .......

**పార్టు - బి**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 14(డి) | 15(బి) | 16(సి) | 17(బి) | 18(ఎ) | 19(ఎ) | 20(బి) |
| 21(ఎ) | 22(సి) | 23(బి) | 24(డి) | 25(బి) | 26(సి) | 27(ఎ) |
| 28(బి) | 29(ఎ) | 30(బి) | 31(డి) | 32(డి) | 33(సి) | |